# కర్నూలు । నంద్యాల
# వార్త

30 జూన్ 2025 | సోమవారం | పేజీలు 4


## భక్తుల సందడితో కిక్కిరిసిన.. శ్రీశైలక్షేత్రం..!



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్29, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. క్యూలైన్లన్ని సందండితో రద్దీని తలపించాయి. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు భక్తులు బారుతు తీరారు. ఈక్రమంలోనే దర్శనం కోరకు గంటల తరబడి సమయం చోటు చేసుకుంది. ఈ నేపధ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకొంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం భక్తులకు అలస్యంగా సాగుతుంది. ఎక్కడ చూసిన భక్తులు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం. శ్రీనివాసరావు ఏర్పాటల్లపై అధికారులను ఎప్పటికప్పుడు

---

## లడ్డు ప్రసాదంలో బొద్దింక వచ్చే అవకాశం.. ఏమాత్రం ఉండదు

: ఈఓ శ్రీనివాసరావు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్29, ప్రభాతవార్త :** శ్రీశైలం లడ్డు ప్రసాదంలో బొద్దింక వచ్చే అవకాశం ఏమాత్రం ఉండదని శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం. శ్రీనివాసరావు ఆదివారంనాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో స్పష్టం చేసారు. దేవస్థానములో ప్రసాద విక్రయ కేంద్రం ద్వారా విక్రయించబడిన లడ్డు ప్రసాదములో ఒక భక్తుడు బొద్దింక వచ్చినట్లుగా దేవస్థానం సిబ్బందితో వాగ్వివాదం చేసినట్లుగా దేవస్థానం దృష్టికి వచ్చిందని తెలిపారు. దేవస్థానంలో తయారు చేసే అన్ని ప్రసాదాలు కూడా ఆలయ సంప్రదాయాలకు అణుగుణంగా పూర్తి నియమ నిష్టలతో మరియు శుచీశుభ్రతలతోనే తయారు చేయడం జరుగు తుందని వివరించారు. ప్రసాదాల తయారికి కూడా నాణ్యమైన సరుకులే వినియేగించడం జరుగుతుందని, నాణ్యతను కూడా అధికారులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రసాదాల తయారిలో దేవస్థానం పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలకు ఐ.ఎస్.ఓ-22000:పుడ్ సేప్టి మేనేజ్మెంట్ సిస్టమ్ దృవికరణ కూడా లబించిందని వెల్లడిపరిచారు. ఈ లడ్డు ప్రసాదాల తయారీ మొత్తం కూడా సీసీ కెమెరాలలో రికార్డు చేయబడుతాయని పేర్కొన్నారు. కావున ప్రసాదాల తయారీ గురించి భక్తులు ఎలాంటి ఆందోళనలకు లోనుకాకూడదని తెలియపరచడం జరుగుతుందని చెప్పారు. శ్రీశైలక్షేత్ర ప్రతిష్టను, భక్తుల మనోభావాలకు భంగపరిచే విధంగా జరిగే ఇటువంటి సంఘటనలు ఎంతో మనోవేదన కలిగిస్తున్నాయని తెలిపారు. కావున ఈ విషయంలో భక్తులందరూ సంమయనంతో వ్యవహరించవలసిందిగా కొరడం జరుగు తుందని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగినా, ఎలాంటి సమస్యలు ఏర్పడినా వెంటనే కార్యనిర్వహణాదికారి వారికి, సంబంధిత విభాగాధికారులకు తెలియజేయవచ్చునని పేర్కొన్నారు.

---

## కొలువేమో సర్కర్‌లో.. పిల్లలేమో ప్రైవేట్‌లో..!

- ప్రభుత్వ పాఠశాలల వైపు కన్నెత్తి చూడని ఉపాధ్యాయుల పిల్లలు..
- బడిబాటలో ఉపాధ్యాయులను నిలదీస్తున్న తల్లిదండ్రులు..
- విద్య బోధించే వారికే ప్రభుత్వ విద్యపై నమ్మకం కుదరడం లేదు..
- నిరుపేద పిల్లలే సర్కర్ బడులకు..





"ప్రజాస్వామ్యంలో అందరికీ హక్కులుంటాయి..దీనిని ఎవరూ కాదనలేరు.. ఎవరిష్టం వారిది.. కానీ ప్రభుత్వ ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు..'మా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు పంపాలని అడిగే మీరు..మీ పిల్లలను ఎందుకు పంపరు' అని పలువురుతల్లిదండ్రులు అడుగుతున్నారు" పాఠశాలలు పున:ప్రారంభానికి ముందు ఎక్కడ విన్నా..ఎక్కడ చూసినా సారాంశం ఒక్కటే.. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలని..ప్రభుత్వ విద్యను కాపాడాలని డిఈవో నుండి ఉపాధ్యాయుల దాకా బడిబాట కార్యాక్రమంలో నినాదాలు అదరగొట్టారు.. కానీ ఇది కేవలం ప్రచార ఆర్భాటానికే సరిపోయింది.. ఉపాధ్యాయులు తమ పిల్లల్లో ఒక్కరిని కూడా ప్రభుత్వ పాఠశాలలకు పంపించకపోవడం గమనార్హం.. వారందరినీ కార్పోరేట్ పాఠశాలలకే పంపిస్తున్నారు. ఈ కారణం కూడా ప్రభుత్వ విద్య అంటే వారికి నమ్మకం కలగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి..

**కోసిగి, జూన్ 29, ప్రభాతవార్త:** ప్రైవేట్ స్కూళ్లు రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయి..కారణం ఈ ప్రైవేట్ స్కూళ్లలో ప్రభుత్వ కొలువుల్లో ఉన్న వారే తమ పిల్లలను ఈ ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బోధించే వారికే ఈ ప్రభుత్వ విద్యపై నమ్మకం కుదరడం లేదు. ఇతర పిల్లలు ఏమైనా గానీ కానీ తమ పిల్లలు మాత్రం కాస్ట్లీ పాఠశాలల్లో చదువుకోవాలనేదే వారి ఉద్దేశ్యం. ఇక ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేది కేవలం నిరుపేద బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారి పిల్లలే.. ఉపాధ్యాయుల వేతనాలు వేలకు వేలు పెరిగాయి..ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించడానికి చిన్నతనంగా భావిస్తున్నారు. ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు తాము పుట్టి పెరిగి చదువుకున్న ఊర్లో కాకుండా, ఉద్యోగం చేస్తున్న చోట కాకుండా పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉండడానికి ఆసక్తి చూపుతున్నారు. పల్లెలు, మండల కేంద్రాలకు చెందిన ఉపాధ్యాయులందరూ జిల్లా, తాలుకా కేంద్రాలలో నివాసం ఉంటున్నారు. తమ పిల్లలను తమకు సమీపంలో ఉండే ప్రభుత్వ పాఠశాలకు పంపకుండా ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. జిల్లా కేంద్రంలో ఉండే వారు తమ పిల్లలను హైదరాబాద్, విజయవాడ లాంటి పెద్ద పట్టణాల్లో లక్షలు వెచ్చించి కార్పోరేట్ విద్యా సంస్థలల్లో చేరుస్తున్నారు. ఇక తాలుకా కేంద్రాల్లో ఉండే వారు కర్నూలు, ఆదోని, అనంతపురం, గుంటూరు, తదితర ప్రాంతాల్లో ఉండే ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తున్నారు. అంతేకాక ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడం కన్నా ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల్లో చేర్పించడానికి ఆసక్తి కనుపర్చుతున్నాడు. ఇక కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పాఠశాలలు సమర్థవంతంగా నడుస్తున్నప్పటికీ వాటిలో ఒక్క ఉపాధ్యాయుడు కూడా తమ పిల్లలను చేర్చలేన్నట్లు తెలుస్తోంది..

**ఉద్యోగులు, ప్రజాప్రతినిదులది అదే దారి:**

ఉపాధ్యాయులు మాత్రమే కాదు..ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న నాల్గవ తరగతి

• వివరాలు 2లో

---

## 5న స్వాతి వేడుకలు

**బనగానపల్లె, జూన్ 29, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివారులో రవ్వలకొండ మీద వెలసిని శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మీ సమేత పావన నరసింహాస్వామి దేవస్థానం నందు 5వ తేది శనివారం స్వాతి వేడుకలు జరుగునని దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, నిర్మాణ కర్త, ధర్మకర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులైన బాలిశెట్టి నరసింహామూర్తి ఆదివారం విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా బాలిశెట్టి పావన నరసింహామూర్తి మాట్లాడుతూ ఉదయమే సుప్రభాత సేవ, తులసి దళాలతో అర్చనలు, పంచామృతాలతో అభిషేకాలు, కుంకుమార్చనలు జరుగునని ఆయన తెలిపారు. ఈదేవస్థానం యొక్క ప్రత్యేకత నవనరసింహా నవగ్రహాలు భారతదేశంలోనే రెండవది మొట్టమొదట యోగానంద దేవస్థానం నందు కాశీనాయన ప్రతిష్ట చేశారు. ఇక్కడ మనం చేశాం. నవ నరసింహులు, నవగ్రహాలు తిరగడం వల్ల అహోబిలం నవనరసింహులు దర్శనం చేసుకున్నంత పుణ్యం దక్కుతుందని మరియు 11 స్వాతిలు తిరిగినచో స్వాతికి 18 చుట్లు నవనరసింహా విగ్రహాలు తిరిగినట్లు మనం అనుకున్నటువంటి కోర్కెలు నెరవేరుతాయని ఆయన తెలిపారు. కళ్యాణ మండపానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులందరు వచ్చి స్వామివారిని దర్శించుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన తెలిపారు.




---

## శిథిలావస్థకు చేరుకున్న బిల్లల్లాపురం, పోలూరు పశు వైద్య కేంద్రాలు

- బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది
- ప్రతిపాదనలు పంపినా నిధులు కేటాయించని ప్రభుత్వం



**నంద్యాల టెక్కె, 29 జూన్, ప్రభాతవార్త:** దేశానికి వెన్నెముక రైతు అంటారు... మరి ఆరైతుకు వెన్నుదన్నుగా నిలిచేది పశుసంపద. మరి ఆ పశుసంపదకు వైద్యం అందించేందుకు ఏర్పాటు చేసిన పశువైద్య కేంద్రాలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో చాలా వరకు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఎక్కడ పెచ్చులూడి మీద పడి గాయాలపాలు కావాల్సి వస్తుందోనన్న భయంతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తూ కాలం వెల్లదీస్తున్నారు. నంద్యాల మండలంలోని బిల్లల్లాపురం, పోలూరు గ్రామాల్లోని పశు వైద్య కేంద్రాల భవనాలు 90శాతం శిథిలావస్థకు చేరుకున్నాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈభవనాలకు మరమ్మత్తులు చేపట్టకపోవడంతో శిథిలావస్థలో ఉన్నాయి. ఈభవనాల్లో కూర్చొని విధులు నిర్వహించాలంటే వైద్య సిబ్బంది భయపడుతున్నారు. నంద్యాల మండలంలోని ఎన్.కొత్తపల్లె, పులిమద్ది, చాపిరేవుల, పోలూరు, బిల్లల్లాపురం, కానాల, పుసులూరు, ఊడుమాల్పురం గ్రామాల్లో రూరల్ లైవ్ స్టాక్ యూనిట్ భవనాలు (ఆర్ఎల్‌యూ) ఉన్నాయి. పులిమద్ది, పెద్దకొట్టాల, పాండురంగాపురంలో వెటర్నరీ డిస్పెన్సరీ(వి.డి) భవనాలు ఉండగా నంద్యాలలో మాత్రం ఏరియా వెటర్నరీ హాస్పిటల్(ఏవీహెచ్) భవనం ఉంది. వీటిలో పోలూరు, బిల్లల్లాపురం భవనాలు 90శాతం శిథిలావస్థకు చేరుకుని ఎక్కడ పడితే అక్కడ పెచ్చులూడి పడడంతో సిబ్బందికి, రైతులకు, పశువులకు ఇబ్బందికరంగా మారింది. ఇక పులిమద్ది, పెద్దకొట్టాల, చాపిరేవుల, పాండురంగాపురం గ్రామాలలోని పశువైద్య కేంద్రాలు 40శాతం శిథిలావస్థకు చేరుకోగా అక్కడ మరమ్మత్తులు చేపట్టాల్సి ఉంది. నంద్యాల, కానాల, పుసులూరు, ఊడుమాల్పురం పశు కేంద్రాల భవనాలు మంచి స్థితిలో ఉన్నాయి. గతేడాది ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి ఎన్ఎండీ. ఫరూక్‌కు పశువైద్య కేంద్రాల సమస్యలతో పాటు బిల్లల్లాపురం, పోలూరు కేంద్రాల్లో నూతన భవనాల నిర్మాణం గురించి పశు వైద్యాధికారులు వినతిపత్రం సమర్పించారు. భవన నిర్మాణాల ప్రతిపాదనలకు సంబంధించి నివేదికను తయారు చేసి పంపాలని ఎంపీడీఓను ఆదేశించగా ప్రతిపాదనలకు సంబంధించిన నివేదికలను ఎంపీడీఓ అందజేశారు. ప్రతిపాదనలు పంపినా నిధులు కేటాయించకపోవడంతో ఈవిషయంపై ఏడీఏ సుబ్బారెడ్డిని అడగగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాము. త్వరలో నిధులు కేటాయించే అవకాశం ఉందని తెలిపారు.



---

## రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల్లో పాల్గొన్న ఉమ్మడి జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు పార్టీ ఇంచార్జ్



**కర్నూల్ హాస్పిటల్ జూన్ 29 ప్రభాతవార్త :** టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన టీడీపీ కేంద్ర కార్యాలయం లో టీడీపీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశమునకు కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పాలకుర్తి తిక్కారెడ్డి, రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రివర్యులు శ్రీ టి. జి. భరత్, కర్నూలు పార్లమెంట్ సభ్యులు శ్రీ బస్తిపాటి నాగరాజు, శాసనసభ్యులు శ్రీ కే. ఇ. శ్యాం కుమార్ (పత్తికొండ), శ్రీ బొగ్గుల దస్తగిరి ( కొడుమూరు) శ్రీ బి. వి. జయ నాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు) నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ కే. మీనాక్షి నాయుడు (ఆదోని) శ్రీ బి. వీరభద్ర గౌడ్ (ఆలూరు) శ్రీ రాఘవేంద్ర రెడ్డి (మంత్రాలయం) రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ దేవేంద్రప్ప, కుడా చైర్మన్ శ్రీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కేడిసిసి బి చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి, డి. సి. ఎం. ఎస్ చైర్మన్ శ్రీ వై. నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ నంద్యాల నాగేంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ తుగ్గలి నాగేంద్ర గార్లు మొదలగు వారితో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికీ తీసుకెళ్లాలని వక్తలు వివరించారు

---

## వైఎస్సార్‌సీపీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం





**కర్నూలు విద్య, జూన్ 29, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా విస్తృతస్థాయి సమావేశం కర్నూలు నగరంలోని లక్ష్మీ కళ్యాణమండపంలో జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ పెద్ది రామచంద్రారెడ్డి, జిల్లా పరిశీలకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా కూటమి పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను నేరవేర్చక పోవడం, అధికారంలోకి వచ్చాక మోసపూరిత పాలన సాగించడాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లెలా రూపొందించిన "రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో"ను క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా ప్రజలకు అందించడానికి ప్రారంభించారు. "బాబు ష్యూరిటి మోసం గ్యారంటి" అనే నినాదంతో ప్రజల్లో చైతన్య రేకిత్తించాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా రీజినల్ కో ఆర్డినేటర్ పెద్ది రామచంద్రారెడ్డి, జిల్లా పరిశీలకులు గంగుల ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఎన్నికల ముందు అలవికానీ హామిలతో ప్రజలను నమ్మించారని ఇంటింటికి హామిల బాండ్లు పంపించి అధికారంలోకి వచ్చారని, కానీ ఒక్క హామికి కూడ న్యాయం చేలేదని ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టారని హామిలను నేరవేర్చమంటే మక్కులు విరగొడతామంటున్న పవన్ కళ్యాణ్‌కు ప్రజలే గట్టి సమాధానం చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, కర్నూలు మేయర్ బి వై రామయ్య, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే బి విరుపాక్షి, ఎమ్మెల్సీ మధుసూధన్, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరకులపాడు ప్రదిఫ్‌రెడ్డి, కర్నూలు మాజీ ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్, కోడూరు ఇంచార్జీ డాక్టర్ సతీష్, అనుబంధ సంఘాల రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటిసిలు, ఎంపీపీలు పాల్గొన్నారు.



---

## నంద్యాలలో యువకుడు.. దారుణహత్య



**నంద్యాల, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల పట్టణశివారులోని ఒక కళ్యాణమండపంలో దేవనగర్‌కు చెందిన సత్యరాజు కుమారుడు వినయ్‌కుమార్(24) ఆదివారం దారుణహత్యకు గురయ్యారు. మృతుడు నంద్యాల రెండవపట్టణ పోలీస్‌స్టేషన్లో గంజాయి, చోరీ కేసుల్లో నిందితుడు. మిత్రులే ఈ హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

---

## మొహర్రం పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- ఫ్యాక్షన్ గ్రామంలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్
- పత్రాలు సరిగా లేని 12 మోటార్ సైకిళ్ల స్వాధీనం
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే జైలుకు తరలిస్తాం
- పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి

**గడివేముల, జూన్29, ప్రభాతవార్త;** గడివేముల మండలంలో ఫ్యాక్షన్ గ్రామమైన పెసరవాయి గ్రామంలో ఆదివారంనాడు పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి, పోలీసు సిబ్బంది క్విక్ రెస్పాన్స్ టీం ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గ్రామంలోని అనుమానిత వ్యక్తుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో చిరు వ్యాపారం (తిను బండారాలు అమ్మే దుకాణం)లో అక్రమంగా విక్రయించడానికి సిద్ధంగా ఉంచిన 15 క్వార్టర్ మద్యం బాటిళ్లను కనుగొన్నారు. అలాగే గ్రామంలో సరిగా ధ్రువపత్రాలు లేని, నంబర్ ప్లేట్లు లేని 12 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్ననరు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ వారికి ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు, ఆస్తి నేరాలు, బాల్య వివాహాలు, మాదక ద్రవ్యాలు, అలాగే గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు తదితర వాటిపై వివరించారు. మొబైళ్లకు వచ్చే ఎలాంటి అవాంచిత లింకులను, ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయరాదన్నారు. అలాగే శాంతియుత వాతావరణంలో మొహర్రం వేడుకలను జరుపుకోవాలన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్విక్ రెస్పాన్స్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కర్నూలు నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)శాఖ మహాసభలు

: ముఖ్యఅతిథిగా.. దంభోళం శ్రీనివాసరావు






**కర్నూలు , జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి :** కాలనీలోని ఆటో స్టాండ్ దగ్గర పార్టీ (సిపిఐ)జెండా ఆవిష్కరణ చేసి అక్కడినుండి మద్దిడి స్వామి గుడి వరకు ర్యాలీగా పోయి అక్కడ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ బహిరంగ సభకు దాసరి మహేష్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూలు నగర సహాయ కార్యదర్శులు దంభోళం శ్రీనివాసరావు సి మహేష్ పాల్గొని ప్రసంగించారు భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ)అనేక పోరాటాలు చేసి దేశంలో కార్మిక కర్షక కష్టజీవుల సమస్యలపై సిపిఐ నిత్యం పోరాటాలు చేస్తుంది అన్నారు. పాలకులు ఎన్నికలకు ముందు అనేక రకాలైన సంక్షేమాన్ని అభివృద్ధిని అమలు చేస్తామని నమ్మబలికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముంచిందన్నారు అలాగే టీవీ నైన్ ప్రజా నగర్ కాలనీలో సుమారు మూడు మూడు వేల ఓట్లు ఉన్న ఈ కాలనీలో 11వదల కుటుంబాలు నివసిస్తున్నారు. వీరికి మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు ఏమాత్రం శ్రద్ధ చూపించడం లేదని అలాగే ఇక్కడ అంగన్వాడి కేంద్రం గానీ గ్రంథాలయం గానీ ఆసుపత్రి గాని లేవు అని మరియు మురుగునీరు పోవడానికి కాలువలు కూడా లేవు సందులలో సిసి రోడ్లు లేవు కారణమేంటి ఇక్కడ ఉన్న వాళ్ళు ఓటు వేయలేదా ఇక్కడున్నవారికి ఇవన్నీ కల్పించడంలో ఎందుకు శ్రద్ధ చూపించడం లేదో ఒక్కసారి అధికారులు ఆలోచించాలని ఇక్కడ ఎవరైతే నివసిస్తున్నారో వారికి ఇంటిపట్టా లిఇచ్చి ఇంటింటికి కులాయి కనెక్షన్ ఇవ్వాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసి సాధించే వరకు పోరాటం చేస్తాదని అన్నారు అనంతరం టీవీ9 ప్రజా నగర్ శాఖ కార్యదర్శిగా ఇమాంబి (బుడ్డల బువ్వమ్మ) సహాయ కార్యదర్శిగా దాసరి మహేష్ బి మధు కమిటీ సభ్యులుగా ఎర్ర లక్ష్మి పద్మమ్మ బి రాము మంజుల అంజి అబ్దుల్ కరీం నౌషద్ బి షా మొదలగు వారిని ఏకీగ్రంగా ఎన్నుకోని మరియు ఇందిరమ్మ కాలనీ ( నట్టు) శాఖ కార్యదర్శిగా ఖాజా ముని సహాయ కార్యదర్శిగా కాజా భాష 9 మంది కమిటీ మెంబర్లుగా ఎన్నుకోని మరియు కుమ్మరి వీధి శాఖ నుండి దేవి భాయ్ శాఖ కార్యదర్శిగా ఈరన్న సహాయ కార్యదర్శిగా 11 మంది కమిటీ మెంబర్లు ఎన్నుకోని మరియు గని గల్లి నుంచి శాఖ కార్యదర్శిగా ఖాజాబీసహాయ కార్యదర్శిగా జరీనా ఖాతూ 9మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం నూతనంగా ఎన్నికైన వారికి అందరికీ నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న ఈశ్వర్ బీసన్న సోమన్న ఇంటి స్థలాల బాధితుల కర్నూలు నగర కన్వీనర్ రామంజి గౌడ్ పాల్గొని పేరు పేరున అభినందనలుతెలిపారు.

# కొలువేమో సర్కార్‌లో.. పిల్లలేమో ప్రైవేట్‌లో..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఉద్యోగి నుంచి ఉన్నతాధికారుల వరకు ఏ ఒక్కరు కూడా తమ పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిస్తున్నట్లు దాఖలాలు లేవు. ప్రతి ఒక్కరూ స్టేటస్ సింబల్‌గా భావిస్తూ అప్పులకు కూడా భయపడకుండా ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారు. ఇక ప్రజాప్రతినిధులు తమకేమి తక్కువ అన్నట్లుగా తమ పిల్లలను కూడా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లోనే చేర్పిస్తున్నారు. చివరికి కూలీ నాలీ చేసుకుంటున్న వారు సైతం తమ పిల్లలను ఆంగ్ల మాధ్యమంలో చదివించాలనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. దీంతో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతోంది..

**ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయుల పరిస్థితి ఇంతే:**

మండల విద్యాధికారుల పిల్లలు, ప్రధానోపాధ్యాయుల పిల్లలు దాదాపుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం లేదని తెలుస్తోంది..కానీ వీరు ప్రతి రోజూ పత్రికల్లో పాఠశాలల్లో నాణ్యమైన విద్య, క్రమశిక్షణ ఉంటుందని ప్రకటనలు ఇస్తున్నారు..పాఠశాలలు పున:ప్రారంభం నుండి వీరు చేయాల్సిన పని బడిబాటలో ఇంటింటికి వెళ్లి విద్యార్థులను బడిలో చేర్పించాలి..కాగా ఇలా అడుగుతున్న ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల నుంచి ప్రశ్నల వర్షం కురుస్తోంది.. మీ పిల్లలు కార్పొరేట్ పాఠశాలలకు, మా పిల్లలు మీ బడికా.. అని నిలదీస్తున్నారు. మీ మీద మీకే నమ్మకం లేక మీరు పిల్లలను చేర్పించలేక పోతే మేము ఎలా చేర్పిస్తామని అడుగుతున్నారు..కాగాపేదలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్నారు..

**ప్రభుత్వ బడుల్లో పేదల పిల్లలే:**

సర్కార్ బడులలో చేరుతున్నది నిరుపేద కుటుంబాలకు చెందిన వారి పిల్లలే..బతుకు సాగించేందుకు నానా ఇబ్బందులకు గురవుతున్న వారి పిల్లలు. తల్లి లేదా తండ్రి లేదా ఇద్దరు లేని పిల్లలు ప్రభుత్వ బడులలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు ఉన్నత వర్గాలకు చెందిన వారి పిల్లలందరూ ప్రైవేట్ విద్యా సంస్థల వైపే మొగ్గుచూపుతున్నారు. పాఠశాలలకు వెళ్లే ఏ విద్యార్థిని కదలించినా బాధకరమైన భావాలే వినిపిస్తాయి.. ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న విద్యార్థులకు కొంత మంది ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తూ అత్యుత్తమ విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారు. అయితే చాలా మంది ఉపాధ్యాయులు బడికి వచ్చామా..వెళ్లామా..అన్న చందంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.. ఇక మరి కొంత మంది ఉపాధ్యాయులుగా పనిచేస్తూనే ప్రైవేట్ విద్యా సంస్థలను స్థాపించి మరి కొందరు..చిట్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ ఇంకొందరూ విధులను నామ మాత్రమంగా నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి..అంతేకాక కొంతమంది సంఘాల పేర్లతో పైరవీలకు ప్రాధాన్యమిస్తూ విధులకు ఎగనామం పెడుతున్నట్లు సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఏది ఏమైనా ప్రభుత్వ శాఖలో పనిచేస్తు జీతాలు తీసుకుంటూ ప్రైవేట్ సంస్థలను ప్రోత్సాహిస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సరైనా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..ప్రభుత్వ పాఠశాలలు కాపాడుకోవడానికి ఎంతకైనా పోరాడుతామని ఉపాధ్యాయుల ఊక దంపుడు ప్రకటనలు ఇస్తున్నారు. కానీ జిల్లా వ్యాప్తంగా దాదాపు 16 వేల మందికి పైగా ఉపాధ్యాయులు, 4వేల మందికి పైగా బోధనేతర సిబ్బంది ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్నారు.

**తీరు మారకుంటే భారీ మూల్యం:**

ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేయని పక్షంలో భారీ మూల్యం చెల్లించక తప్పదని విద్యా నిపుణులు విమర్శిస్తున్నారు....పాఠశాలలో పిల్లలు లేకపోవడంతో జిల్లాలో ఇప్పటికే కొన్ని పాఠశాలలు మూతపడ్డాయి..అంతేకాక 30 మంది కంటే తక్కువగా ఉన్న పాఠశాలలు అధికంగా ఉన్నాయి..ఇలాంటి పరిస్థితుల్లో అటు ఉపాధ్యాయులు, ఇటు తల్లిదండ్రులు బాధ్యాతాయుతంగా వ్యవహరించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని విద్యా వేత్తలు కోరుతున్నారు..ప్రభుత్వ పాఠశాలలు మెరుగు పడక పోవడంతోతూతూ మంత్రాంగా తరగతులను నిర్వహిస్తూ తమ పిల్లలను మాత్రం కార్పొరేట్ పాఠశాలలకు పంపుతున్నారు..మరి ఈ కూటమి ప్రభుత్వంలోనైనాసర్కార్ ఉద్యోగుల పిల్లలను సర్కార్ బడులలో చేర్పించేలా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

# వాల్మీకి నాయకుడికి న్యాయం జరుగుతుందా

: పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపి పార్టీకి సేవలు సొసైటీ చైర్మన్ పదవి కోసం ఎదురుచూపులు
కొండ గోవిందప్పకు అధిష్టానం ఆశీస్సులు వర్తిస్తాయా

**చిప్పగిరి, జూన్, 29, ప్రభాతవార్త :**



ఆలూరు నియోజకవర్గం లోని చిప్పగిరి మండలం లోని సీనియర్ వాల్మీకి నాయకుడు తెలుగుదేశం పార్టీ నేత వాల్మీకి కొండా గోవిందప్పకు పార్టీలో న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీలో కార్యకర్తల్లో చర్చ మొదలైంది. తెలుగుదేశం పార్టీకి 1983 క్రీస్తు శేషులు నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించినప్పటి నుండి పార్టీ కోసం చిప్పగిరి మండలంలో సేవలు చేసి పార్టీని అంచలంచలగా అభివృద్ధిలో నడిపించాడు. ఈసారి చిప్పగిరి సొసైటీ బ్యాంకు చైర్మన్ కోసం ఆలూరు తాలూకా టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడును కలిసి విన్నవించుకోగా, చిప్పగిరి మండలంలో అధిక జనాభా గల వాల్మీకులకు కచ్చితంగా న్యాయం చేస్తామని, ఇన్చార్జి వీరభద్ర గౌడ్ సొసైటీ బ్యాంకు చైర్మన్ గిరిలో ప్రపోజల్ చేసి అధిష్టానానికి పంపినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. కర్నూలు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో మండలంలో సొసైటీ చైర్మన్ల లిస్ట్ ప్రకటించినప్పటికీ ఆలూరు నియోజకవర్గం లోని మండలంలో చైర్మన్ ల లిస్టు ప్రకటించకపోవడంతో, ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాల్మీకులకు పెద్దపీట వేస్తానని వాల్మీకులకు అన్ని రకాల న్యాయం చేస్తామని బహిరంగ ప్రకటనలు చేస్తుండగా చిప్పగిరి మండలంలో వాల్మీకి టిడిపి సీనియర్ నాయకుడు కొండా గోవిందప్ప ఆనాటి నుండి ఈనాటి వరకు తెలుగుదేశం పార్టీకి సేవలు అందించి పార్టీని అభివృద్ధి పథంలో విజయకేతనం ఎగరవేయడంలో ముందుండి పార్టీ కార్యక్రమాలు నడిపించన ఘనత కొండా గోవిందప్పకు ఉందని పలువురు టిడిపి శ్రేణులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా అన్ని వర్గాలకు టిడిపి పార్టీలో అందరివాడు అందర్నీ పలకరించి పార్టీ కోసం పనిచేసే కొండా గోవిందప్ప కు బేల్దోన సొసైటీ చైర్మన్ నామినేటెడ్ పదవిని కేటాయించాలని టిడిపి శ్రేణులు అభిమానులు అధిష్టానాన్ని నియోజకవర్గ నాయకులను కోరుతున్నారు. కొండ గోవిందప్ప కు వాల్మీకి నాయకునికి న్యాయం జరుగుతుందా లేదా తెలియాలంటే వేచి చూడక తప్పదు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**హోళగుంద, జూన్, 29, ప్రభాతవార్త :**



ప్రశాంతమైన గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆలూరు సిఐ రవి శంకర్ రెడ్డి హోళగుంద ఎస్ ఐ దిలీప్ కుమార్ లో అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ హోళగుంద మండల పరిధిలోని నెర్ణికి తాండ గ్రామంలో ఆలూరు ఎస్సై మహబూబ్ బాషా సిబ్బందితో కలిసి గ్రామంలో చుట్టుపక్కల కొండ ప్రాంతాలలో కార్డెన్ సర్చ్ నిర్వహించి వెంకటేష్ నాయక్ అను వ్యక్తి వద్ద నుంచి 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనది అన్నారు సుమారు 400 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేయడమైనది అన్నారు మండల పరిధిలో ఎక్కడైనా నాటుసారా తయారుచేసినా అమ్మినా కఠిన చర్యలు తప్పవు అన్నారు మండల పరిధిలోని ఎవరైనా అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు.

# భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

**హోళగుంద, జూన్, 29, ప్రభాతవార్త :**



ఆదివారం సందర్భంగా దేవరగట్టు భక్తులతో కిటకిట లాడిందని ఆలయ అర్చకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం సందర్భంగా శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ మహా మంగళహారతి అర్చకులు గిరిస్వామి మనోహర్ స్వామి పూజలు చేశారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ గిరి పైకెక్కారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరఫున అన్నదాన ఏర్పాటు చేశారు.

# గడివేముల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా దేశం సత్యనారాయణరెడ్డి

**గడివేముల, జూన్29, ప్రభాతవార్త;**



గడివేముల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా దేశం సత్యనారాయణరెడ్డి, సొసైటీ మెంబర్లుగా బత్తుల సుభద్రమ్మ, అంబటి శివారెడ్డిలు నూతనంగా ఎన్నికయ్యారు. ఎ్ననకైన సభ్యులకు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడివేముల మండల సింగిల్ విండో చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఇంతటి అవకాశాన్ని కల్పించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల కళ్లల్లో ఆనందం నింపడం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే జైలుకే....

– రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన ఎస్ఐ నాగార్జునరెడ్డి



**గడివేముల, జూన్29, ప్రభాతవార్త;**

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే జైలుకు తరలిస్తామని ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నేర ప్రవృత్తి కలిగిన వారికి, రౌడీ షీటర్లకు ఎస్ఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేర ప్రవృత్తి కలిగిన వారిలో మార్పు తెచ్చి, సత్ప్రవర్తనతో మెలగడానికి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండేలా కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. చెడు అలవాట్లను వదిలి మంచి నడవడికను అలవర్చుకోవాలన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితనా ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

: నిస్వార్థంగా పనిచేసిన కార్యకర్తకు పార్టీలో గుర్తించి న్యాయం చేస్తాం
: నంద్యాల నీటి సంఘం చైర్మన్ చాబోలు ఇలియాస్



**ఆత్మకూరు, జూన్29, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తించి న్యాయం చేస్తుందని నంద్యాల నీటి సంఘం చైర్మన్ చాబోలు ఇలియాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నీటి సంఘం సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని, కక్ష పూరిత రాజకీయం వలన రాష్ట్ర అభివృద్ధి తలకిందులైందని విమర్శించారు. రాష్ట్రానికి వచ్చిన కూటమి ప్రభుత్వం లక్షలాది తెలుగుదేశం కార్యకర్తల శ్రమకు ఫలితమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషి ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నివాలని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను తెలుసుకొని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డారాజశేఖరరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు రవీంద్ర, పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, మైనార్టీ నాయకులు నూర్‌బేగ్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కప్పట్రాళ్ల గ్రామంలో మంచినీటి బోరు ఏర్పాటు

– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి చొరవతో బోరు ఏర్పాటు చేయించిన నాయకులు



**దేవనకొండ, జూన్29, ప్రభాతవార్త;**

మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ బోరు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు టీడీపీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున తెలిపారు. ఈ మేరకు ఆదివారం గ్రామంలో బోర్‌వెల్ ద్వారా బోరు వేయించగా మూడు ఇంచుల నీళ్లు పడినట్లు తెలిపారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించిన టీడీపీ ఇన్‌చార్జి బోరు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొర్ల సుంకన్న, నారాయణ, రవికుమార్‌గౌడ్, రంగనాయకులు, రంగన్న, తిమ్మప్ప, గోపాల్, దుబ్బన్న, చిన్నలక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘంలో పదవుల పండగ



**మద్దికెర, జూన్29, ప్రభాతవార్త;**

మద్దికెర మండల సహకార సంఘం చైర్మన్‌గా ఎడవల్లి ఆనంద్‌ను నియమించారు. సంఘం సభ్యులుగా సుగులప్ప, పెద్దపెద్దన్నను నియమించారు. వీరిని టీడీపీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కింది స్థాయి కార్యకర్తలను గుర్తించి పదవులు ఇచ్చేది ఏకైక పార్టీ టీడీపీ పార్టీనేనని ఆయన తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆశీస్సులతో మండలంలో మరింత అభివృద్ధి చెందుతుందన్నునరు. ఈ కార్యక్రమంలో ఆనంద్, ఆనీలతో పాటు పలువురు పాల్గొన్నారు. అలాగే బురుజుల సొసైటీ చైర్మన్‌గా ఎర్రిస్వామి, శ్రీనివాసులు, వీరేష్ సభ్యులుగా ఎన్నికయ్యారు.

# 38 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు...!

: చదువులు చెప్పిన గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు
ఒకరినొకరు చూసుకొని మురిసిపోయిన స్నేహితులు ..

**పెద్దకడబూరు, జూన్ 29, ప్రభాతవార్త :**



ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిసామా చదువులమ్మ చెట్టు నీడలో .. అంటూ 38 ఏళ్ల క్రితం మండల కేంద్రమైన పెద్దకడబూరు జిల్లా పరిషత్ పాఠశాలలో కలిసి చదువుకున్న 1986 87 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక రెయిన్బో పాఠశాల ఆవరణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువుల చేత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు చిన్నప్పుడు చదువుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు పలకరించుకుంటూ మురిసిపోయారు. తమకు చదువు చెప్పిన గురువులు గోవింద్ రెడ్డి పంపాపతి రెహనా తదితర పూర్వ ఉపాధ్యాయులను శాలువా పూలదండలతో సన్మానించి పాదాభివందనం చేశారు. పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కొంతమంది పూర్వ విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు ఇన్ని సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకే చోట కలుసుకొని మాట్లాడుకోవడం మరపురాని తీపి గుర్తులుగా మిగిలిపోతాయని పూర్వ విద్యార్థులు తెలిపారు. అవకాశం ఉంటే ఇలాంటి వేడుకలు మరికొన్ని జరుపుకోవాలని కోరారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి మెమొంటో శాలువా స్వీట్ బాక్స్ ఇచ్చి మళ్లీ కలుద్దాం అంటూ సొంత గ్రామాలకు వెళ్లిపోయారు. చదువు చెప్పిన గురువులను శాలువా పూలమాలలతో ప్రధాన రోడ్ల వెంబడి టపాకాయలు కాలుస్తూ ఊరేగిస్తూ వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మురళీధర్ రెడ్డి రఘు నాథరావు గురుమూర్తి మీసేవ ఆంజనేయులు మల్లికార్జున ఓబులేష్ వన్నూరు స్వామి మునెప్ప వెంక టేశ్వర్లు ప్రతాప్ రెడ్డి అంజి బాబు వీరేష్ నరసింహులు అరుణ సుమిత్ర పద్మ పాల్గొన్నారు.

# వృద్ధులకు వికలాంగులకు ఇంటి దగ్గరికే వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ..

**పెద్దకడబూరు, జూన్ 29, ప్రభాతవార్త :**



మండల పరిధిలో బసలదొడ్డి గ్రామంలో ఆదివారం రేషన్ డీలర్లు యోహాన్ , అయ్యప్పలు ద్విచక్ర వాహనాల ద్వారా ఇంటింటికి వెళ్లి వృద్ధులు వికలాంగులకు రేషన్ సరుకులు పంపిణీ చేశారు రెవెన్యూ అధికారులు ఆదేశాల మేరకు 1వ తేదీకి రెండు మూడు రోజులు ముందుగానే గ్రామంలో నడవలేని వృద్ధులు వికలాంగులు గుర్తించి దాదాపు 60 మందికి రేషన్ సరుకులు పంపిణీ పంపిణీ చేశామన్నారు ఇక నుండి ప్రతి నెల 26వ తేదీ నుండి 30వ తేదీ లోపు వృద్ధులు వికలాంగులకు ఇంటి దగ్గరికే వెళ్లి రేషన్ సరుకులు అందిస్తామన్నారు. ఇంటి దగ్గరికి వచ్చి రేషన్ సరుకులు ఇవ్వడం పట్ల వృద్ధులు వికలాంగులు హర్షం వ్యక్తం చేశారు నడవలేని పరిస్థితిలో ఉన్న తమకు ఇంటి దగ్గరికే రేషన్ సరుకులు పంపించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ప్రదీప్‌రెడ్డి ఆర్థిక సాయం

**మంత్రాలయం, జూన్29, ప్రభాతవార్త;**



నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన మార్తమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. మృతిచెందిన మహిళ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మహిళ కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ప్రదీప్‌రెడ్డి హామీ ఇచ్చారు. వీరి వెంట సర్పంచ్ భీమయ్య, నాయకులు జనార్ధన్‌రెడ్డి, మల్లికార్జున, హోటల్ పరమేష్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

**ఆత్మకూరు, జూన్29, ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రణదీర్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం దేశంలో ప్రజలు ధనవంతులయ్యారని చెప్పడం ఆశా స్పదంగా ఉందని తెలిపారు. ఆదాన్ని అంబానీల ధనవంతులైనంత మాత్రాన దేశం అభివృద్ధి చెందిన్నట్లు కాదని ప్రధాని నరంద్రమోడి అనుసరించే విదానాల వల్ల పేదలు ఎప్పటికి ధనవంతులు కాలేరని అన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని మోది గత 11 ఏళ్లలో ఇచ్చిన ఉదో్యగాలు ఎన్ని అని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు పెడిడే రైతులపై ప్రజలపై భారం పడుతుందని ఈ చర్యను ఉపసంహరించుకోవాలన్నారు. పోరాటాలకు సిపిఎం న్యాయకత్వం సిద్దం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మంజుల, రామ్ నాయక్, సురేంద్ర, నాగేశ్వరరావు, బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పున: నిర్మాణాలు మహాద్భుతం

**– అయోధ్య రామ మందిర నిర్మాణ ఇంచార్జు కోటేశ్వర శర్మ**





**కోడుమూరు,జూన్ 29, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే పున: నిర్మాణాలు అద్భుతం .. మహాద్భుతంగా ఉన్నాయని అయోధ్య రామ మందిర నిర్మాణాల ఇంచార్జు,విశ్వహిందూ పరిషత్ నేషనల్ సహాయ కార్యదర్శి కుప్పగంతుల కోటేశ్వరశర్మ అన్నారు. ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆదివారం కోటేశ్వర శర్మ వారి మిత్ర బృందం సభ్యులు ఇక్కడ నిర్వహించ తలపెట్టిన నిర్మాణాలను సందర్శించి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కోటేశ్వర శర్మ మాట్లాడారు. కోడుమూరు పట్టణంలో వేల సంవత్సరాల పాటు కలియుగ దేవుడు శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయ నిర్మాణాలు ఈ ప్రాంతంలో చెక్కుచెదరకుండా నిలువాలన్న సంకల్పం ఎంతో గొప్పదన్నారు. ఈ నిర్మాణాలకు రూపకర్తగా ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డే ఒక శిల్పిగా,నిర్మాతగా మారాడంటే ఆ దేవుని సంకల్పం ఉండబట్టే ఇంతటి నిర్మాణాలకు పూనుకోవడం గర్వించతగ్గ విషయమన్నారు. ఎంతో మహో న్నతమైన నిర్మాణాలను తలపెట్టిన చైర్మన్‌కు వెంకన్న దేవుని ఆశిస్సులు తప్పక సిద్ధి స్తాయన్నారు. ఇక్కడ జరిగిన ఆలయ నిర్మాణాలల్లో ఎక్కడా కూడా ఒక ఇనుప ముక్కకానీ, ఇసుక, సిమెంట్ కనిపించ లేదన్నారు. అంకుటిత దీక్షతో చేపట్టిన ఈ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆ దేవ దేవుని ప్రార్థిస్తానన్నారు. అనంతరం కోటేశ్వర శర్మకు ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి ఆలయ కమిటి సభ్యులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈయన వెంట ఆంధ్రప్రదేశ్ ఖాదీ కమీషన్ చైర్మన్ చంద్రమౌళీ, ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచాక్ సురేంద్ర, మురళీ, అశోక్, విఠల్, జీతూరి రవి, కమిటీ సభ్యులు పెనుమాడ రాజశేఖర్, కిరణ్, దామోదర్, రామక్రిష్ణ, మధుసూదన్, వెంకటేశ్వరరెడ్డి, నటరాజ్, వేణుగోపాల్, విజయ్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తితో నా జీవితం ధన్యం - సౌభాగ్యమ్మ

**– విధి నిర్వహణలో చేసిన సేవలే ఉద్యోగికి గుర్తింపు – సర్పంచ్ వేల్పుల జయపాల్**

**– పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి– ఎంపీపీ లాలం రమేష్**

**వెలుగోడు, జూన్ 29, ప్రభాతవార్తః** ఉపాధ్యాయ వృత్తిలో తాను ఆత్మసంతృప్తి చెందానని ఆ వృత్తితో నా జీవితం ధన్యం అవుతుందని పదవి విరమణ చేస్తున్న ఉపాధ్యాయురాలు సౌభాగ్యమ్మ అన్నారు. ఉద్యోగి అయిన విధి నిర్వహణలో అదించిన సేవలు గుర్తింపు నిస్తాయని వెలుగోడు మేయర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్ అన్నారు. ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని వెలుగోడు మండల ఎంపీపీ లాలం రమేష్ అన్నారు. వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా సౌభాగ్యమ్మ విధులు నిర్వహిస్తు ఆదివారం పదవి విరమణ చేశారు. అలదేవిధంగా వెలుగోడు మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్ వెలుగోడు ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామలింగారెడ్డి, మగ్బూల్ బాషా, మాజీ ఎంపీపీ సీతమ్మ రిటైర్డు హెచ్ఎంలు అబ్దుల్ అజీజ్ సత్యనారాయణ హేడ్గే వర ్మ పాఠశాలల అధినేత వర్మ, పూర్వపు హెచ్ఎంలు రాజేశ్వరీ, రూతు, మాజీ సర్పంచ్ ఏ తిరుపాల్‌రెడ్డి, యాదాటి నాగేంద్రుడు తదితరులు పాల్గొని మాట్లాడుతూ సౌభాగ్యమ్మ ఉపాధ్యాయురాలుగా విద్యాపరంగా చేసిన సేవలు కొనియాడారు. సౌభాగ్యమ్మ సర్వీసు కాలంలో తోటి ఉపాధ్యాయులతో సఖ్యతగా ఉండి విధులు నిర్వహించారన్నారు. తమ కుటుంబంతో శేషజీవితం, సుఖసంతోషాలతో ఆరోగ్యంగా గడపాలని వారన్నారు. అనంతరం ఉమ్మడి కర్నూలు జిల్లా నలుమూలల నుండి వచ్చి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, పూలమాలలు శాలువలు యాదాటి రవీంద్రుడు, సౌభాగ్యమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. పదవి విరమణ గ్రహీత సౌభాగ్యమ్మ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలుగా సేవలు అందించడం తనకు సంతృప్తిని ఇచి ్చందన్నారు. తనకు జన్మనిచ్చి తనను తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు రుణపడి ఉంటానని అదేవిధంగా తన జీవిత భాగస్వామికి కూడ రుణపడి ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో ఓల్డ్ స్టూ ్టండెంట్స్ నాయకులు జయరామిరెడ్డి, సుల్తాన్ మోహిద్దిన్, నాసురుల్లా ఖాన్, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, పుల్లయ్య, వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం రామకృష్ణ, మోహినుద్దిన్ ఖాన్ విద్యార్థులు మండలంలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పథకంలోని అవినీతిపై కేంద్ర ప్రభుత్వంచే విచారణ జరిపించాలి

**– జిల్లా వైసీపీ పంచాయతీరాజ్ విభాగపు అధ్యక్షుడు పిఎస్ అస్లాం**



**గూడూరు,జూన్ 29, ప్రభాతవార్త ః** రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై కేంద్ర ప్రభుత్వంచే విచారణ జరిపించాలని జిల్లా వైసీపీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు పిఎస్ అస్లాం డిమాండ్ చేశారు. ఆదివారం గూడూరులో మండల స్థాయి వైసీపీ శ్రేణులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల దగ్గర నిర్వహించే ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఉపాధి హామి పథకంలో జరిగే అవినీతిపై ఎండగడుతూ వాటిపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నామన్నారు. అందుకే ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ పనులను గ్రామ పంచాయతీ పాలక వర్గంతోనే పనులను పర్యవేక్షణ జరిగేలా చూడాలన్నారు. అదే విధంగా తల్లీకి వందనం కార్యక్రమాన్ని సర్పంచులకు అప్పగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను తక్షణమే విడుదల చేసి వాటిని వెంటనే పంచాయతీ పాలకవర్గాల ఖాతాలకు విడుదల చేయాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 73,74ను సవరణల మేరకు సర్పంచులకు ఉన్న అధికారాలను అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రద్దు చేసిన పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగుల నియమకాలను వెంటనే తిరిగి నియమించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ హామి మేరకు గ్రామాలల్లో వసూలు చేస్తున్న ఇంటి పన్నులను స్థానిక సంస్థల ఖాతాలకు జమచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల వైసీపీ నాయకులు రామాంజినేయులు,కౌన్సిలర్లు ఖలీల్,డ్రైవర్ మది ్దలేటి,కో ఆప్సన్ మెంబర్ మదార్ సాహెబ్,సమీర్ భాష,మౌలాలి,పత్తిరంగడు,మూజిక్ భాష,సుధాకర్,రషీద్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ బాటిళ్లతో సోఫాసెట్



**నంద్యాల టెక్కె, 29 జూన్, ప్రభాతవార్త:** ప్లాస్టిక్ బాటిళ్లను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా వాటిని సక్రమంగా ఉపయోగించడం వల్ల ఉపయోగాలు కూడా ఉంటాయని నంద్యాల మండలంలోని కానాల గ్రామ సచివాలయ సిబ్బంది నిరూపించారు. అందుకు ఉదాహరణే కానాల గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన చెక్కతో తయారు చేసిన సోఫాసెట్టే నిదర్శనం. చెక్కతో చేసిన సోఫా సెట్ పైభాగంలో ఇసుకతో నింపిన సుమారు 300బాటిళ్లను పెట్టి అమర్చారు. బాటిళ్ల పైభాగంలో దూదితో కుట్టిన బెడ్‌ను ఏర్పాటు చేసి చక్కగా కూర్చునేలా ఏర్పాటు చేశారు. సోఫా మీద బరువున్న వ ్యక్తులు కూర్చున్నా ఎలాంటి ఇబ్బంది ఉండదు. మూతలతో కూడిన ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లను ఉంచడం వల్ల అందులో గ్యాస్ చేరి పగిలే అవకాశం ఉందని అందుకోసం బాటిళ్లల్లో ఇసుక నింపడం వల్ల సోఫా మీద బరువున్న వ్యక్తులు కూర్చున్నా బాటిళ్లు పగలకుండా సౌకర్యవంతంగా కూర్చోవచ్చని సచివాలయ సిబ్బంది తెలిపారు.

## ఎర్రగుడిదిన్నె గ్రామంలో ట్రాక్టర్ల బ్యాటరీలు, టేప్‌రికార్డర్ల చోరీ



**రుద్రరం, జూన్ 29, ప్రభాతవార్త :** మండలంలోని ఎర్రగుడిదినె ్న గ్రామంలో ట్రాక్టర్లకు అమర్చిన బ్యాటరీలు, టేప్‌రికార్డర్లు చోరీకి గురైనాయి. గ్రామస్తుల వివరాలమేరకు ఇళ్లదగ్గర నిలిపి ఉన్న మూడు ట్రాక్టర్లకు సంబంధించిన బ్యాటరీలను, టేప్‌రికార్డర్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు బాధితులు ఆదివారం తెలిపారు. గతంలో కూడ రెండు ట్రాక్టర్లకు సంబంధించిన బ్యాటరీలు, టేప్‌రికార్డర్లను ఎత్తుకు వెళ్లినట్లు ట్రాక్టర్ల యాజమానులు తెలిపారు. గ్రామంలో వరుస దొంగతనాలు చోటు చేసుకుంటునా ్నయని గ్రామస్తులు తెలిపారు. దొంగతనాలకు పాల్పడే వారిని గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వైసిపి బలోపితానికి కృషి చేస్తా



**తుగ్గలి,జూన్ 29,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపితం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు వైసిపి రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు.. ఆదివారం వైకాపా రాయలసీమ ఇన్‌చార్జ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు సిద్దమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా ఐటి విబాగపు అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్29, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజుల లో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించ బడుతోంది. భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపం లో లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## పోతిరెడ్డిపాడు గేట్లు వెంటనే ఎత్తాలి




**నందికొట్కూరు, జూన్29 ,ప్రభాతవార్త:** జూలై 2వ తేదీకి పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో గేట్లు ఎత్తుతామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజశేఖర్ తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ ఏడాది కర్ణాటక, మహారాష్ట్రలో ముందసుత వర్షాలు కారణంగా శ్రీశైలం ప్రాజెక్టుకు 865 అడుగులు నీరు చేరుకుందనికావున రాయలసీమ రైతాంగాన్ని ఆదుకునేందుకు పోతిరెడ్డిపాడు గేట్లను ఎత్తి నీటిని వదలాలని లేని పక్షంలో రైతులను సమీకరించి మూడో తేదీన రైతు సంఘం ఆధ్వర్యంలో గేట్లు ఎత్తుతామని ఆయన ప్రభుత్వానికి తెలిపారు. సుంకేసుల డ్యాం నుండి కెసి కెనాల్‌కు నీటిని విడుదల చేయాలని, రైతులు అనేక మండలాలలో మొక్కజొన్న తదితర పంటలు వేసుకున్నారని వర్షం లేక ప్రభుత్వం నీటిని వదలక పోవడంతో రైతులు దున్ని వేస్తున్నారని కావున ప్రభుత్వం వెంటనే స్పంధించి నీటిని వదలాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు ఎం.నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ఉస్మాన్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అష్టావధానం



**పత్తికొండ,జూన్ 29,ప్రభాతవార్త:** స్తానిక కమలా కళానికేతన్ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో 40వ అష్టావదానము శతావధాని శ్రీ ఉప్పల దడియం భరత్‌శర్మ చే అవదానం ఆదివారం నిర్వహించారు. ముందుగా మాజీ మండల ప్రసిడెంట్ నాగరత్నం జ్యోతి ప్రజ్వలన చేయగా జనప్రియ కవి ఏలూరు జంగన్న కవి, అధ్యక్షతన సాహిత సభ జరిగింది. సవ్వప్ప ఈరన్న రచించిన 74వ పుస్తకం విద్యార్థి–శతకం పుస్తకావిష్కరణ అనంతరం శతావధాని శ్రీఉప్పల దడియం భరత్‌శర్మ అషాట్టవదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ, పృచ్ఛక వర్గముగా గంగధర్, ఓంకార్,ఆవుల బసప్ప, రాజేష్, షేక్ సద్దం, రామకృష్ణ, శ్రీకృష్ణ, బాస్కర్ పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్29,ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు ఆదివారంనాడు విజయవాడ వాస్త వ్యులు యుద్దనపూడి మాధురిజ్యోత్స్న దంపతులు రూ.1,01,116/–ల విరాళమును పర్యవేక్షకురాలు పి.దేవికకు అందజేసారు.విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## స్త్రీ సంక్షేమశాఖలో కార్యకర్త, ఆయా పోష్టులకు నోటిఫికేషన్



**నందికొట్కూరు,జూన్ 29,ప్రభాతవార్త:** నందికొట్కూరు స్త్రీ సంక్షేమశాఖ ప్రాజెక్టు పరిధిలోని మినీ అంగన్వాడీ కార్యకర్త పోష్టు, ఆయా పోష్టుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లుగా సిడిపిఓ మంగవల్లీ తెలిపారు. విలేకర్లతో ఆమె మాట్లాడుతు కొత్తపల్లి మండలంలోని జానాల గూడెం ఎస్టీ కోటాలో మినీ అంగన్వాడీ కార్యకర్త పోష్టు 1, కొత్తపల్లి, పగిడ్యాల, మిడుతూరు, నందికొట్కూరు మండలాలలో అంగన్వాడి ఆయాల ఏడు పోష్టుల నియామకాలకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. నందికొట్కూరులోని 6వ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా పోష్టు1 (బీసీ.సి), మల్యాల–3లో1 (బీసి.ఏ), మిడుతూరు మండలంలోని సున్నంపల్లిలో1, (ఈడబ్ల్యూఎస్), మాసాపేట 1(ఓసీ), పగిడ్యాల మండలంలోని ప్రాతకోట–4లో 1(ఓసి),లక్ష్మాపురం–1లో 1(బీసీ.డి), కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల–2వ కేంద్రంలో 1(ఎస్సీ గ్రూప్3)అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. మినీ అంగన్వాడీ ఆయా కార్యకర్త, ఆయా పోష్టులకు దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. 2024 జూలై 1వ తేదీ నాటికి 21 ఏళ్ళు నిండి 35 ఏళ్ళలోపు వయస్సు కలిగిన వారు అర్హులని ఆమె పేర్కొన్నారు. అభ్యర్థి తప్పని సరిగా వివాహితురాలై ఉండి స్తానికంగా నివాసితురాలై ఉండాలన్నారు. ఎస్టీ,ఎస్సీ జనవాస ప్రాంతాలలో అభ్యర్థులలో 21 ఏళ్ళు నిండిన వారు లేని పక్షంలో దిగువ వయస్సు 18ఏళ్ళు నిండిన వారు అర్హులన్నారు. పుట్టిన తేదీ, కులధృవీకరణ, విద్యార్హత, నివాస స్థలం, వితంతువు భర్త మృతి ధృవీకరణ, వికలాంగులు పిహెచ్‌సి, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు పత్రాలను జతచేయాలని ఆమె తెలిపారు. జూలై 1వ తేదీ 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని సిడిపిఓ తెలిపారు.

## సహకార సొసైటి చైర్మన్‌గా ఎస్.ముర్తుజావలి ?



**నందికొట్కూరు,జూన్ 29,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం దశల వారిగా చేపడుతున్న నామినేటెడ్ పదవులలో భాగంగా సహకార సొసైటి చైర్మన్ పదవులకు శ్రీకారం చుట్టింది. నందికొట్కూరు సహకార సొసైటి చైర్మన్‌గా ఎంతో కాలంగా తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తున్న ఎస్.ముర్తుజావలిని నియమించిట్లు తెలిసింది. నందికొట్కూరు నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది సహకార సొసైటీలు ఉన్నాయి. వీటికి చైర్మన్లను నియమించినట్లు పేర్లు వెలు వడ్డాయి. ఇంకా అధికారంగా రావలసి ఉంది. ఇందులో నంది కొట్కూరు సహకార సొసైటి చైర్మన్‌గా ఎస్.ముర్తుజావలి, మరో ఇద్దరు సభ్యులుగా, పగిడ్యాల సహకార సొసైటికి బొగ్గుల దామోదర్‌రెడ్డి, ఇద్దరు సభ్యులు, మిడుతూరు మండలంలోని పీర్‌సాహెబ్ పేట సొసైటికి చైర్మన్‌గా చింతలపల్లి వెంకటేశ్వర్‌రెడ్డిలతో అన్ని సహకార సొసైటీలకు చైర్మన్లను అధికారికంగా నేడే రేపో ప్రకటించే అవకాశం ఉంది.

## కల్లుదేవకుంట సొసైటీ చైర్మన్‌గా రాఘమ్మ



**మంత్రాలయం, జూన్29, ప్రభాతవార్త;** మండలంలోని కల్లుదేవకుంట సొసైటీ చైర్మన్‌గా వగరూరు గ్రామానికి చెందిన రాఘమ్మను ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వం అన్ని సొసైటీలకు నూతన చైర్మన్‌లను ఎన్నుకుంది. ఇందులో భాగంగా వగరూరు గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు రామిరెడ్డి సతీమణి రాఘమ్మను చైర్మన్‌గా నియమించింది. నామినేటెడ్ పదవులను భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా రాఘమ్మను నియమించడం జరిగింది. సొసైటీ చైర్మన్‌గా తనను నియమించడంతో టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డికి రాఘమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఈడబ్ల్యూసి, బీసి సర్టిఫికెట్లపై విచారణ చేయాలి



**పత్తికొండ,జూన్ 29,ప్రభాతవార్త:** స్తానిక రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న కుల ధృవీకరణ పత్రాల జారిలో జరుగుతున్న అవకతవకలపై వెంటనే విచారణ చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షులు కర్ణ నరేష్ డిమాండ్ చేశారు. ఎకనామికల్ బ్యాక్‌వైడ్ క్యాస్ట్ సర్టిఫికెట్ల పైన వీఆర్వోలు, ఆర్.ఐ. తహసిల్దార్ ఎలాంటి విచారణ చేయకుండా సర్టిఫికెట్లు జారీ చేయడం దారుణమని, ఇలాంటి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలా కులధృవీకరణ పత్రాలు ఇవ్వడం అర్హులైన వారందరు నష్టపోతారని దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన కోరారు.

## లాల్‌స్వామిక ప్రత్యేక ఫతేహాలు



**చాగలమర్రి, జూన్ 29, ప్రభాతవార్త :** చాగలమర్రిలోని చిన్నమకానం కాలనీలో మొహరం పండుగ సందర్భంగా వెలసిన లాల్‌స్వామికి భక్తులు ఆదివారం ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లాలుస్వామికి పూలసేరాలను కట్టి తమ ముడుపులను సమర్పించుకున్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని లాల్‌స్వామికి ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు.

## వర్షం కోసం 1వ తేదీన శ్రీదంతాల లింగమయ్యస్వామికి ప్రత్యేక పూజలు



**నందికొట్కూరు,జూన్ 29,ప్రభాతవార్త:** రైతన్నల ఆశలు ఆకాశం వైపు చూస్తున్న ఈ తరుణంలో వరుణ దేవుడుని ప్రసన్నం చేయాలన్న సంకల్పంతో జూలై 1వ తేదీన దట్టమైన నల్లమల అడవులలో పాతమాడుగుల గ్రామ సమీపంలో వెలసిన శ్రీదంతాల లింగమయ్యస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఫర్టిలైజర్స్ మరియు ఫెస్టిసైడ్స్ దుఖాణల యాజమాన్యం కమిటీ సభ్యులుగా ఏర్పడి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.వర్షాలు కురవని సమయంలో అనాధిగా రైతులు శ్రీదంతాల లింగమయ్యస్వామికి ప్రత్యేక పూజలు చేస్తే వర్షాలు కురుస్తాయనే దృడనమ్మకం. రైతన్నల కోసం తమ వంతుగా స్వామివారికి 1వ తేదీన ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు వేదమంత్రోచ్చరణలతో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మాకం రమేష్,కురువ చంద్రేష్, గుజ్జుల స్వామన్న, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటదినేష్‌రెడ్డి, నాగేశ్వరరావు, మూలింటి వెంకటేశ్వర్లు, కురుకుంద శ్రీకాంత్, గుజ్జుల గౌరీశ్వరనాయుడు పాల్గొన్నారు.


# 2027 జమిలీ ఎన్నికలకు.. సిద్ధంగా ఉండాలి

**– వైకాపా రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి**




**నంద్యాల, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**
ప్రతి వైకాపా నాయకులు విస్తృతస్థాయిలో ప్రచారం నిర్వహించి ప్రజలను చేసిన కూటమి నాయకుల తీరును ఎండగడుతూ 2027లో జరగనున్న జమిలీ ఎన్నికలకు సిద ంగా ఉండాలని వైకాపా రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. వైకాపా అధ్యక్షులు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాలలో ఆదివారం వైకాపా విస్తృతస్థాయి సమావేశం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాటసానిరాంభూపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో భాగంగా దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండగట్టే కార్యక్రమంలో భాగంగా రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో 2024,బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కూటమిచేసిన మోసాలను జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామీణ స్థాయిలో చంద్రబాబు హామీలను అమలుచేయకపోవడం వల్ల కలిగిన నష్టాలను తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపి పోచాబ్రహ్మానందరెడ్డి, ఎంఎల్‌సిలు ఇసాక్‌బాష, కల్పలతారెడ్డి, జెడ్‌పి చైర ఒమన్ పాపిరెడ్డి, మా.జీ ఎంఎల్‌సి గంగులప్రభాకరరెడ్డి, మాజీ ఎంఎల్‌ఏలు శిల్పాచక్రపాణిరెడ్డి, గంగులబ్రిజేంద్రారెడ్డి, నందికొట్కూరు ఇంచార్జి డాధారసుధీర్, నంద్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, ఎంపిపిలు శెట్టి ప్రభాకర్, సైమన్, రాష్ట్రమాజీ మార్ ్కఫెడ్ చైర్మన్ పిపి.నాగిరెడ్డి, మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు డా.శశికళారెడ్డి, మాజీ వ్యవసాయసలహామండలి అధ్యక్షులు భరత్‌కుమార్ రెడ్డి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్‌బాష, జిల్లా ప్రధాన కార్యదర్శులు, జిల్లాలో వివిధ స్థాయిలో ఉన్న అధ్యక్షులు, కార్యదర్శులు, మండల స్థాయినేతలు,

# బిజెపి పార్టీ బలోపేతం.. పార్టీలో చేరికల హవా.. : కౌన్సిలర్ వి.లలితమ్మ



**ఆదోని జూన్ 29 ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కులమతాలకు అతీతంగా బారతీయ జనతా పార్టీ లో చేరికలు కొనసాగుతున్నాయని 35వ వార్డు అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తెలిపారు. ఆదివారం ఆదోని మున్సిపాలిటీ 14వ వార్డు ఖాజీపురా కాలనీలో వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పార్థసారథి సమక్షములో దాదాపు 75కుటుంబాలు బారతీయ జనతా పార్టీ లో చేరినట్లు లలితమ్మ వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ కురుక్షేత్ర యుద్ధానికి వెళ్ళేటప్పుడు అర్జునుడి రథానికి సారధ్యం వహించిన కృష్ణపరమాత్మ తన సలహాలు సూచనలతో పాండవులకు విజయాన్ని చేకూర్చినట్లుగా వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఆదోని అభివృద్ధి లో వెనుకబడి ఫ్యాక్టరీలు మూతబడి, సరైన ఆయకట్టు నీరులేక, కష్టపడి సంపాదించు కోవడానికి సరైన పనులు లేక ఆదోని ప్రజలు జీవనోపాధి కోసం వలసలు వెళుతూ దారిద్ర్య రేఖకు దిగువకు జారిపోతున్న ప్రస్తుత సమయములో ఆదోని అభివృద్ధి కట్టుబడి పనిచేయాలనే ధృడమైన సంకల్పములో ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి సారధ్యం వహించడానికి అభినవ పార్థసారథి గా ముందుకు వచ్చి, ఆదోని నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న తీరును ఆదోని ప్రజలే కాకుండా రాష్ట్ర ప్రజలందరు ఎమ్మెల్యే పార్థసారథి వైపు చూస్తున్నారని అందులో భాగంగానే ఈరోజు ఖాజీపురా కాలనీలో బారతీయ జనతా పార్టీలో తాహెర్ భాషా నాయకత్వములో చేరికలు కొనసాగుతున్నాయని లలితమ్మ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ నా నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా ఒక సేవకుడిగా ప్రజల కష్టాలను సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానని, దయచేసి వైఎస్సార్ పార్టీ చేసే కుట్రలు కుతంత్రాలకు అవకాశం ఇవ్వకుండా కులాల మధ్య,మతాలమధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తున్న విషయాన్ని ప్రజలంతా గమనించి వైఎస్సార్ పార్టీ కుతంత్రాలను తిప్పికొట్టాలని ప్రజలందరికీ ఎమ్మెల్యే పార్థసారథి పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమములో కర్నూలు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, ఆదోని నియోజకవర్గ కో కన్వీనర్ నాగరాజు గౌడ్,ఆదోని సెంట్రల్ జోన్ బిజెపి అధ్యక్షుడు తోవి నాగార్జున, సౌత్ అధ్యక్షుడు మహబూబ్ భాషా, బిజెపి ప్రధాన కార్యదర్శులు రమేష్ ఆచారి,సాకరే వినోద్ కుమార్,పూల రఘు,వీరన్న, తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో దేవాలయభూములు అన్యాక్రాంతం కానివ్వం

**– జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచిమధు**



**నంద్యాల, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల జిల్లాలో దేవాలయభూములు అన్యాక్రాంతం కానివ్వమని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి అన్నారు.ప్రథమ నంది దేవాలయభూముల నుంచి అనుమతులు లేకుండ కొందరు రస్తా నిరా ్మణానికి ప్రయత్నిస్తున్నారనే సమాచారం మేరకు ఆయన ఆదివారం ప్రథమనంది దేవాలయం వద్దకు చేరుకుని ఇఓ రామానుజన్‌తో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆలయంలో మహాపరమశివుడికి ఆయన అభిషేకం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులతో పాటు సత్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అభిరుచిమధు మాట్లాడుతూ నవనందుల్లో ప్రథమనంది దేవాలయం ఒకటి కావడంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. శనివారం అర్ధ్దరాత్రి రస్తా ఏర్పాటుకు ప్రయత్నించినట్లు ఇఓ పోలీ సుల దృష్టి ్టకి తీసుకువెళ్లడంతో కబ్జాచేయాలనుకున్న వారు పారిపోయారన్నారు. 1946లో శంకరమ్మ అనే మహిళ కొందరికి రస్తా హక్కులు రాసి ఇచ్చినట్లు పత్రాలు సృష్టించారన్నారు. ఇరువర్గాలు కోర్టుకు వెళ్లడంతో 1990లో రస్తాహక్కులు చెల్లవని కోర్టు తీర్పునిచ్చిందన్నారు. కోర్టు తీర్పును గౌరవించకుండ రస్తా ఏర్పాటుకు ప్రయత్నించడం ఏమిటని ప్రశి ్నంచారు. ఎవరిదగ్గరైనా అనుమతులు ఉంటే చూపించాలని కోరారు. గతంలో ప్రహారీగోడకు నిధులు మంజూరై ఆగిపోయాయని రాష్ట్రముఖ్యమంత్రి, దేవాదా యశాఖ, బిజెపి పెద్దల దృష్టికి తీసుకువెళ్లి గోడ ఏర్పాటుకు ప్రయత్నిస్తానన్నారు. ఎవరైనా ఆ క్రమించునేందుకు ప్రయత్నిస్తే తన దృష్టికి తేవాలని అభిరుచి మధు కోరారు. ఈయన వెంట వృదా ్ధశ్రమం నిర్వాహకులు స్వామిరెడ్డి,బాలన్న, తదితరులు పాల్గొన్నారు.

# చింతలాయపల్లె గ్రామంలో



# ఫూట్ పెట్రోలింగ్

**కొలిమిగుండ్ల, జూన్ 29, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతాలయపల్లె గ్రామంలో ఆదివారం సిఐ రమేష్‌బాబు ఆయన సిబ ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి చింతలాయపల్లె గ్రామంలోని పురవీధుల్లో తిరిగి అనంతరం గ్రామ ప్రజలను సమావేశపరిచి గ్రామంలో ఎలాంటి గొడవలు, హత్యలు, కార్పణ్యాలు పెట్టుకోవద్దని సిఐ రమేష్ బాబు గ్రామ ప్రజలకు తెలుపుతూ గ్రామంలోని ప్రజలందరు ప్రశాంత జీవనం గడపాలన్నదే తన ఉద్దేశమని గ్రామ ప్రజలకు హెచ్చరికలు జారీచేశారు.

# బంగారు నెక్లెస్‌ను బహూకరించిన పీఠాధిపతి

**మంత్రాలయం, జూన్29, ప్రభాతవార్త;**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఉడిపి మఠానికి ఆదివారం బంగారు నెక్లెస్‌ను బహుమానంగా ఇచ్చారు. ఉడిపిలోని శ్రీ పుట్టిగే మఠానికి ఈ నెక్లెస్‌ను పీఠాధిపతి శ్రీ సుగునేంద్రతీర్థులకు అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.



# కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో.. బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**: డాక్టర్స్ డే2025 సందర్భంగా కర్నూలు లో మెన్స్ ఓపెన్ డబుల్స్ బ్యాడ్మింటన్**

**కర్నూల్ హాస్పిటల్ జూన్ 29 ప్రభాతవార్త**
కిమ్స్ హాస్పిటల్స్, కర్నూలు మరియు ఐఎంఏ, కర్నూలు వారి సౌజన్యంతో ఆదివారం ఉదయం 8 గంటల నుండి రాయలసీమ వైద్యుల కోసం ప్రత్యేకంగా మెన్స్ ఓపెన్ డబుల్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2025 నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో రాయలసీమ వ్యాప్తంగా ఉన్న డాక్టర్లు పాల్గొన్నారు. మొదటి విజేతగా డా. అమరేంద్రనాథ్ రెడ్డి మరియు డా. వాసు రెడ్డి రోలింగ్ ట్రోఫీ గెలుచుకున్నారు. రెండవ విజేతగా డా. ఎడ్విన్ మరియు డా. భరత్, మూడవ విజేతగా డా. సునీల్ కుమార్ రెడ్డి మరియు డా. అనిల్ నిలిచారు. వైద్య విద్యార్థుల క్యాటగరీలో మొదటి విజేతగా (డా). భరత్ మరియు (డా). భార్గవ్ నిలిచారుఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు సీఓఓ డా. సునీల్ సేపూరి మరియు ఐఎంఏ సెక్రటరీ డా. శీ. జు. రామ్ మోహన్ రెడ్డి, ప్రెసిడెంట్ డా. రామచంద్ర నాయుడు గారు మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఫిట్ గా మారుతారు. ముఖ్యంగా బ్యాడ్మింటన్ ఆడడం వల్ల శరీరానికి మంచి వ్యాయామం అవుతుంది. ఈ టోర్మమెంట్ లో చాలా మంది వైద్యులు పాల్గొన్నారు. నిత్యం డాక్టర్లు రోగులకు వ్యాయామం చేయాలని చెబుతుంటారు. ఈరోజు ఆ వైద్యులే ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం అభినందించాల్సిన విషయం. భవిష్యత్తులో మరిన్ని క్రీడా టోర్మమెంట్ నిర్వహించేందుకు కిమ్స్ హాస్పిటల్స్ కృషి చేస్తుంది.



# రైతులు తొందరపడి.. మొక్కజొన్న పంటను దున్నేయకండి

**- ఎండిన మొక్కజొన్న పంటలను పరిశీలించిన డిఏవో వెంకటేశ్వర్లు**



**పాములపాడు రూరల్, జూన్ 29, ప్రభాతవార్తః**
రైతులు తొందరపడి మొక్కజొన్న పంటలను దున్నేయకూడదని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు రైతులను కోరారు. పాములపాడు మండలంలో అధికశాతం మొక్కజొన్న రైతులు పంటలను దున్నేశారని కథనాలు వరుసగా పత్రికల్లో రావడంతో ఆదివారం డిఏవో వెంకటేశ్వర్లు మండలం లోని మొక్క.జొన్న పంటలను పరిశీలించారు. మొక్కజొన్న పంటల పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను కూడ తెలుసుకున్నారు. రైతులు మండలంలో ప్రధాన పంటగా మొక్కజొన్ననే వేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి దృష్టికి తెచ్చారు. వర్షాధారం, బోరు బావుల కింద కూడ మొక్కజొన్న పంటనే సాగుచేస్తామని తెలిపారు. బోరు బావులకు నీరు వచ్చేంత పెద్ద వర్షం కురువలేదని అందుకే పంటలను దున్నేస్తున్న పరిస్థితి వచ్చిందని రైతులు జిల్లా వ్యవసాయ అధికారికి తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొక్కజొన్న పంట పూర్తిగా ఎండిపోలేదని మొక్కజొన్న పైరు వర్షం వస్తే మళ్లీ రికవరి అవుతుందన్నారు. వర్షం పూర్తిగా పడకుండా పోదని మండలంలోని కొన్నిగ్రామాల్లో వర్షాలు పడ్డాయని కొన్నిగ్రామాల్లో పడకపోయినా గానీ ఖచ్చితంగా వర్షాలు అవకాశం ఉందన్నారు. వర్షాకాలం కాబట్టి గాలి ఎండ తీవ్రత లేదని చల్లటి గాలి వాతావరణం ఉందని పగలు కొద్దిగా వాడుపట్టినట్టి అనిపించినప్పటికి రాత్రి మళ్లి పైరు పచ్చగా ఉంటుందన్నారు. ఒకవేళ పైరు పూర్తిగా ఎండిపోయిన ట్లయితే నానో యూరియా (లిక్విడ్)స్ప్రేచేసు కున్నట్లయితే పంట నీటిబెట్టను తట్టుకునే శక్తి వస్తుందన్నారు. ఇంతలోవర్షాలు పడితే మాములు పైరుగా ఉంటుందన్నారు. అలాగే న్యూట్రిన్స్ కూడ స్ప్రేచేసుకోవచ్చన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో రైతులు తొందరపడి పంట చెడగొట్టద్దని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏవో టిఏ అయుబ్ బాషా, మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డి, రైతులు కోట్ల నాగేశ్వర్‌రెడ్డి, అంబయ్య, భీమ శేఖర్, తిమ్మయ్య, రైతు సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, రైతులు పాల్గొన్నారు



# విద్యారంగానికి పరమేశ్వర్‌రెడ్డిచేసిన సేవలు.. మరువలేనివి

**- పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పదవి విరమణ పొందడం సతోషదాయకం : డిఈఓ**



**కర్నూలు విద్య, జూన్ 29, ప్రభాతవార్తః**
అన్ని వృత్తుల్లో కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని అటువంటి ఉపాధ్యాయ వృత్తిలో పరమేశ్వర్‌రెడ్డి 35 సంవత ్సరాలు పనిచేసి పదవి విరమణ చెందడం గర్వకారణమని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ శామ్యూల్ పాల్ అన్నారు. ఆదివారం కర్నూలులోని కేశవగ్రాండ్స్ నందు ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసయాదవ్ అధ్యక్షతన గోనెగండ్లమండలం కున్నారు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కె పరమేశ్వర్‌రెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి ముఖ్య అతిథులగా హాజరయి ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని అటువంటి ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘ కాలం పాటు సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులుగా గణిత ఉపాధ్యాయులుగా గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులుగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిదా ్దరని అంతేకాక తాను పనిచేసిన ప్రతిచోట విద్యార్థుల మనసులను చూరగొని ప్రజలతో నిరంతరం సత్సంబంధాలను కలిగి విద్యార్థులకు కావాల్సిన ప్రాథమిక అవసరాలు తీర్చితూ విద్యాభివృద్ధికి ఆయన సేవలు మరువలేనివి అన్నారు. ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికె జనార్థన్‌లు మాట్లాడుతూ నీతి నిజాయితీ నిబద్ధత సమయపాలన వృత్తి పట్ల అంకితభావంతో ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తు ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దార న్నారు. అనంతరం దంపతులిద్దరిని ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత కె పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో నిరంతరం సత్సంబంధాలను కలిగి ఉండాలన్నారు. ఈకార్య క్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై నారాయణ, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మాజీ పూర్వ ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న, ప్రధానోపాధ్యాయుల సంఘం మాజీ రాష్ట్ర అద్యక్షులు ఓంకార్, ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ, మదుసూధన్ శర్మ, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొని విద్యారంగానికి అయనచేసిన సేవలను కొనియాడారు.

# అడవిపందిని చంపిన కేసులో.. వ్యక్తి అరెస్ట్

**చాగలమర్రి, జూన్ 29, ప్రభాతవార్త**
మండలంలోని కదిరిపురంతండాకు చెందిన మూడేబాలునాయక్ తండ్రి లాలునాయక్‌ను అడవిపందిని చంపిన కేసులో ఆదివారం అరెస్టు చేసినట్లు డి.వనిపెంటసెక్షన్ ఫారెస్టు అధికారి రామక్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదా ్దయి నుంచి మూడు మచ్చుకత్తులను, చనిపోయిన అడవిపందిని స్వాధీనం చేసుకున్నామన్నారు. కళేబరాన్ని చాగలమర్రి పశువైద్యాదికారితో పోస్టుమార్టం నిర్వహించా మన్నారు. రుద్రవరం ఫారెస్ట్ రేంజర్ ముర్తుజావలి ఆదేశాలమేరకు జె.సుభాష్, డి.వనిపెంట, పెద్దవంగలి బీట్ ఎఫ్‌బిఓ ఎం.మదన్‌గోపాల్, ఎఫ్‌డిఓ ముత్యాలపాడు తండా బీట్, సాబార్‌బేస్ క్యాంపు ప్రొటెక్షన్ వాచర్ల సమక్షంలో అడవిపంది మృతదేహాన్ని దహనం చేసినట్లు ఆయన తెలిపారు.

# చిన్న తుంబలం సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తా..!

**: 40 ఏళ్లుగా ఒకే కుటుంబం చేతిలో సొసైటీ ..**
**: రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం**
**: సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప**



**పెద్దకడబూరు జూన్ 29 ప్రభాతవార్త :** టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి సహకారంతో చిన్నతుంబలం సొసైటీని వచ్చే నాలుగేళ్లలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని గత 40 ఏళ్లుగా ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తుల నాయకత్వంలో సొసైటి ఉండేదని నేడు రాష్ట్ర ప్రభుత్వము త్రీ మెన్ కమిటీ ద్వారా సొసైటీ చైర్మన్ గా తనను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగిందని ఇందుకు సహకరించిన టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డికి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డికి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న ల కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చిన్న తుంబలం సింగల్ విండో సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప తెలిపారు ఆదివారం ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి తను వంతు కృషి చేస్తానని ఇందుకు గ్రామ పెద్దలు రైతులు సహకారం అందించాలన్నారు రాఘవేంద్ర రెడ్డి సహకారంతో సొసైటీకి పూర్వ వైభవం తీసుకొస్తానని ఏ ఒక్క రైతుకు ఇబ్బంది లేకుండా ఎరువులు విత్తనాలు వ్యవసాయ సబ్సిడీ పనిముట్లు అందిస్తానన్నారు అలాగే అర్హులైన ప్రతి రైతుకు సొసైటీ ద్వారా స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలు అందిస్తామన్నారు గత 40 ఏళ్లుగా ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తుల చేతిలో సొసైటి నడిచిందని నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాల్మీకుల కు అవకాశం ఇచ్చారన్నారు తమ నాయకులు తన పై నమ్మకం ఉంచి సొసైటీ చైర్మన్ గా అప్ప చెప్పారన్నారు తమ సొసైటీ పరిధిలో ఉన్న రైతులు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన కందనాతి నరసప్ప ను మండల టిడిపి నాయకులు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు అభినందించారు

# పదవి విరమణ పొందిన ఎస్ఐకి ఘన విడ్కోలు



**బనగానపల్లె, జూన్ 29, ప్రభాతవార్తః**
బనగానపల్లె పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులునిర్వహిస్తు ఉద్యోగ విరమణ పొందిన ఎస్ ఐ వెంకటసుబ్బయ్యకు ఆదివారం స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా విడ్కోలు పలికారు. ఈసందర ్భంగా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఆయనను సిఐలు ప్రవీణ్‌కుమార్, మంజునాథ్‌రెడ్డి, ఎస్ఐలు దుగ్గిరెడ్డి, రాజారెడ్డి, బిటి వెంకటసుబ్బయ్యలు ఘనంగా సన్మానించారు. ఈసందర ్భంగా అర్బన్ సిఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్ఐ వెంకట సుబ్బయ్య విధి నిర్వహణలో మంచి సేవలు అందించడం జరిగిందన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయనకుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని కోరారు. అనంతరం ఎస్ఐ వెంకటసుబ్బయ్య మాటా ్లడుతూ విధి నిర్వహణలో పోలీస్ ఉన్నతాధికారులు క్రిందిస్థాయి సిబ్బంది తనకు ఎంతో సహకరించడం జరిగిందని ఈసందర ్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం సిఐలు, ఎస్ఐలు విధి నిర్వహణలో ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో డోన్ రూరల్ సిఐ రాకేష్, బేతంచెర్ల సిఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమనంది దేవస్థానం ఖాళీ స్థలంపై.. రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను..!

**నంద్యాల, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**
ప్రహారీగోడ నిర్మిస్తే స్థలాలకు కాసులవర్షం కురుస్తుందని నంద్యాలలోని ప్రథమనంది దేవస్థానం ఖాళీస్థలంపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రహారీగోడ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. స్థలాలకు రహదారి లేకపోవడంతో దేవస్థానం స్థలం కొలతలు లేకుండ కబ్జాచేసే ప్రయత్నంలో ఉన్నారు. కొలతలు వేసి ప్రహారీగోడ నిర్మిస్తే స్థలాలకు విలువ తగ్గి ్గందని భారీ వ్యూహం రూపొందించారు. అమలు చేసేందుకు రాత్రికి రాత్రే రోడ్డు నిర్మాణానికి సిద్దమయ్యారు. రహదారి నిరా ్మణం కోసం స్థలం వద్దకు జెసిబిలు భారీగా చేరుకుంటున్నాయి. భారీ వాహనాల్లో గ్రావెల్‌తో సర్వం సిద్దం చేశారు. దేవస్థానం స్థలాలు అన్యాక్రాంతం రక్షించాల్సిన బాధ్యత ఎవరిది అన్నది ప్రశ్న.